News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :275 | ఖమ్మం | శుక్రవారం, నవంబర్ 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



సర్ ప్రక్రియలో ఓటర్లకు షాక్

- 73 లక్షల పేర్లు గల్లంతు!
- అర్హులైన ఓటర్లకూ తప్పని ఇబ్బందులు..
- ఫారం-6 దరఖాస్తులపై ఆందోళన
- నేటితో నోటీసుల విచారణ గడువు పూర్తి..
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా

హైదరాబాద్

తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ వివాదాలకు, ఆందోళనలకు కేంద్రంగా మారుతోంది. ఆగస్టు 17న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏకంగా 73,39,235 మంది పేర్లను చేర్చలేదు. గైర్హాజరు, శాశ్వతంగా వలస వెళ్లడం, మరణం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు వంటి కారణాలతో వారిని ఏఎస్‌డీడీ జాబితాలోకి చేర్చారు. అయితే ఈ జాబితాలో - మిగతా3లో

గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం ఫోకస్

- నవంబర్ 15లోగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల ప్రణాళిక సిద్ధం చేయండి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ప్రతినిధులకు ప్రత్యేక లైజనింగ్ అధికారులు.. భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- పర్యాటక, విద్యా రంగాలపై ప్రత్యేక ప్రదర్శనలు.. ఇతర రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం



హైదరాబాద్

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' ఏర్పాట్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 15వ తేదీలోగా సమ్మిట్‌కు సంబంధించిన సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని గడువు విధించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ప్రత్యేకంగా ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం సూచించారు. విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, - మిగతా3లో



అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

- గోకుల్ డెయిరీ వివాదంపై రాహుల్ విమర్శలు
- ఎన్నికల తర్వాత నిబంధనలు మార్చిందని ఆరోపణ
- 25 స్థానాల్లో కాంగ్రెస్ ప్యానెల్‌కు 13 సీట్లు
- బోర్డులో నామినేటెడ్ సభ్యుల నియామకంపై వివాదం
- సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న పవన్ ఖేడా



ధైర్యముంటే ప్రధానికి లేఖ రాయండి

- రాహుల్‌కు అమిత్ షా సవాల్..
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్, ఈవీఎంలపై చర్చకు సిద్ధమని వెల్లడి
- చొరబాటుదారుల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్‌కు ప్రశ్న
- పార్లమెంట్‌ను అడ్డుకుంటున్నారంటూ విమర్శలు
- ఓటర్ల జాబితా సవరణను సమర్థించిన సీఎం సైనీ

పారా క్రీడల్లో భారత్ పతకాల ప్రభంజనం!

- 14 నుంచి 114కు.. పారా అథ్లెట్ల సత్తా!
- మీరు దేశాన్ని గర్వపడేలా చేశారు
- ఆసియా పారా గేమ్స్‌లో భారత క్రీడాకారుల ఘనత
- 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్య పతకాలు
- ఐదు ప్రపంచ రికార్డులు.. తొమ్మిది ఆసియా రికార్డులు
- మహిళా అథ్లెట్ల ప్రదర్శనపై ప్రధాని ప్రశంసలు



ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ

- యువ ఓటర్ల నమోదుకు ఈసీ కీలక నిర్ణయం
- నవంబర్ 30న ముసాయిదా జాబితా ప్రచురణ
- 2027 జనవరి 21న తుది ఓటర్ల జాబితా
- ఆధార్ సమర్పణ స్వచ్ఛందమేనని స్పష్టీకరణ
- ఓట్ల తొలగింపుపై క్షేత్రస్థాయి విచారణ తప్పనిసరి



దేశవ్యాప్తంగా వందే భారత్ హవా..

- నిండిపోతున్న సీట్లు, స్లీపర్లకు ఫుల్ డిమాండ్
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో వందే భారత్ రైళ్లకు భారీ స్పందన
- తిరువనంతపురం-మంగళూరు రూట్‌లో 189% రికార్డు స్థాయి ఆక్యుపెన్సీ
- తొలి వందే భారత్ స్లీపర్‌కు కూడా 114% పైగా ఆక్యుపెన్సీ నమోదు





తెలంగాణకు కేంద్రం భారీ వరం

- రూ.3,892 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం!
- హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, అలంపూర్‌లో ఐదు కీలక పనులకు గ్రీన్‌సిగ్నల్
- అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.873 కోట్ల కేంద్ర సాయం
- గోదావరి జలాల తరలింపు, వరద కాల్వలు, వారసత్వ కట్టడాల అభివృద్ధికి నిధులు

హైదరాబాద్

తెలంగాణలో పట్టణాభివృద్ధికి సంబంధించిన ఐదు కీలక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైదరాబాద్, వరంగల్, హనుమకొండ, అలంపూర్‌లో మొత్తం రూ.3,892 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని జాతీయ అపెక్స్ కమిటీ పచ్చజెండా ఊపింది. - మిగతా3లో

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి



- గ్లోబల్ సమ్మిట్‌లో భారీ పెట్టుబడులు వస్తాయనే నమ్మకం
- పారిశ్రామిక విధానాలతో ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నాం: పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు.. నవంబర్ 19న ఇందిరమ్మ చీరల పంపిణీ
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా.. ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

హైదరాబాద్

తెలంగాణలో ప్రపంచ దేశాలతో పోటీపడేలా పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సీనియర్ మంత్రులకు బాధ్యతలు అప్పగించామని, ఈ సదస్సు సందర్భంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. దీపావళి సందర్భంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం - మిగతా3లో

రైతు భరోసా పేరుతో సైబర్ మోసం!

- 2.73 లక్షల మంది రైతులకు నకిలీ ఎస్ఎంఎస్‌లు..
- సైబర్ క్రైంకు వ్యవసాయ శాఖ ఫిర్యాదు
- రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయంటూ మోసం.. సైబర్ క్రైంకు ఫిర్యాదు
- రేవంత్ పేరుతో రైతులకు నకిలీ సందేశాలు
- అప్రమత్తంగా ఉండాలని సూచన



హైదరాబాద్

తెలంగాణలో రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమయ్యాయంటూ కొన్ని జిల్లాల రైతులకు నకిలీ సందేశాలు వచ్చినట్లు వ్యవసాయ శాఖ గుర్తించింది. 'తెలంగాణ రైతాంగానికి నమస్కారం. రైతు భరోసా పథకం కింద ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎకరాకు ఇచ్చే మొత్తాన్ని రూ.12 వేలకు పెంచింది. ఆ మొత్తాన్ని మీ ఖాతాలో జమ చేశాం. ఇది మీ వ్యవసాయ పెట్టుబడికి ఉపయోగపడుతుందని సంతోషిస్తున్నాను. ఇట్లు.. మీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి' అంటూ సందేశాలు పంపించారు. ఈ వ్యవహారంపై సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్), నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) సంస్థలతో చర్చించిన అనంతరం ఈ సందేశాలు పూర్తిగా - మిగతా3లో

విదేశీయుల పాస్‌పోర్ట్, వీసా నిబంధనల్లో సడలింపు

- పాక్ పౌరులు, మైనార్టీ శరణార్థులకు ఊరట..
- శ్రీలంక తమిళులు, టిబెటన్లకూ మినహాయింపులు
- కేరళలో స్థిరపడిన వారికి మరో మినహాయింపు
- భారత మూలాలున్న మలేసియా, సింగపూర్ పౌరులకూ



సర్ ప్రక్రియలో ఓటర్లకు షాక్

-మొదటిపేజీ తరువాయి

నిజమైన ఓటర్ల పేర్లు కూడా ఉన్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పేర్లు గల్లంతైన వారిలో చాలామంది తిరిగి ఓటు హక్కు పొందేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోలేదన్న ఆందోళన నెలకొంది. రాష్ట్రంలో గతంలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 2.64 కోట్ల మంది పేర్లు మాత్రమే చోటు చేసుకున్నాయి. తొలగించిన పేర్లలో అర్హులైన ఓటర్లు ఉంటే ఫారం-6తో పాటు నిర్దేశిత డిక్లరేషన్ సమర్పించి తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచించారు. అయితే దరఖాస్తుల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఓటర్లకు అందిన సమాచారం, అవగాహనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిజమైన ఓటర్ల పేర్లూ తొలగించారా?

కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలో సుమారు 30 ఏళ్లుగా నివసిస్తున్న పుల్లయ్య కాంబ్లే ఓటును శాశ్వతంగా నివాసం మారినవారి జాబితాలో చేర్చినట్లు ఆయన చెబుతున్నారు. ఎస్సైగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా 1983 నుంచి ఓటు వేస్తున్నానని, కుటుంబ సభ్యుల ఓట్లు కొనసాగుతుండగా తన ఓటు మాత్రమే ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తున్నారు.

ఒకే బూత్‌లో ఇద్దరి పేర్లు మాయం

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ 39వ పోలింగ్ బూత్ పరిధిలో నివసిస్తున్న గంగారపు స్టీఫెన్ తన పేరును ఆచూకీ లేనివారు, గైర్హాజరైనవారి జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. ఇదే బూత్ పరిధిలో నివసిస్తున్న పొలుమారి సిలువయ్య పేరు కూడా తొలగించినట్లు చెబుతున్నారు. కూలి పనులు చేసుకుంటూ గ్రామంలోనే ఉంటున్న తన ఓటును ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నిస్తున్నారు.

పత్రాలిచ్చినా జాబితాలో చోటు లేదు

హైదరాబాద్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు సభ్యులు ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తిగా నింపి బీఎల్‌వోకు అందించినట్లు చెబుతున్నారు. పత్రాలు స్వీకరించినట్లు బీఎల్‌వో సంతకం చేసినప్పటికీ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని వారి ఆరోపణ. దీంతో చిరునామా లభ్యం కాలేదన్న కారణంతో ఓటర్ల పేర్లు తొలగింపు జాబితాలోకి



వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గడువు ముగిసిందని తెలియక..

ఎన్యూమరేషన్ పత్రాల సమర్పణకు ఆగస్టు 10 చివరి తేదీగా నిర్ణయించారు. అయితే కొందరు ఓటర్లు అవగాహన లేక పత్రాలను సమర్పించలేకపోయారు. మరికొందరు ఊళ్లకు వెళ్లడం, పనుల ఒత్తిడి, గడువు గురించి సమాచారం లేకపోవడం వంటి కారణాలతో పత్రాలను తమ వద్దే ఉంచుకున్నారు. దీంతో వారి పేర్లు ఏఎస్‌డీడీ జాబితాలోకి వెళ్లినట్లు తెలుస్తోంది.

డిజిటలైజేషన్ కాకపోవడంతో సమస్యలు

హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో చివరి రోజున పెద్ద సంఖ్యలో ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించినట్లు తెలుస్తోంది. వాటిని సకాలంలో డిజిటలైజేషన్ చేయకపోవడంతో కొందరి పేర్లు ముసాయిదా జాబితాలో కనిపించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. పత్రాలు అందించినా నమోదు కాలేదని పలువురు ఓటర్లు చెబుతున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల అధికారులు సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉండేలా చూడాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

నేడు నోటీసుల విచారణకు గడువు

మరోవైపు ముసాయిదా జాబితాలోని వివరాల్లో వ్యత్యాసాలు, 2002 ఓటర్ల జాబితాతో అనుసంధానం కాని వివరాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 92.88 లక్షల మందికి నోటీసులు జారీ చేశారు. వీరిలో 71.23 లక్షల మంది అర్హులని గుర్తించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు అనుమతించినట్లు అక్టోబర్ 7 నాటి గణాంకాలు వెల్లడించాయి. నోటీసుల విచారణ, పరిష్కార ప్రక్రియకు నవంబర్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్న డిమాండ్

ఏఎస్‌డీడీ జాబితాలో పేర్లు ఉన్న అర్హులైన ఓటర్లను గుర్తించి తిరిగి జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పలు రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులను కోరాయి. బీఎల్‌వోల స్థాయిలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని, ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించినా పేర్లు గల్లంతైన వారి ఫిర్యాదులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాయి. తుది జాబితా వెలువడేలోగా అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది.

రైతు భరోసా పేరుతో సైబర్ మోసం!

-మొదటిపేజీ తరువాయి

అవాస్తవమని ప్రభుత్వం నిర్ధారించింది. ఈ ఏడాది రబీ పంటకు సంబంధించి రైతు భరోసా పథకం పేరిట సుమారు 2,73,128 మంది రైతుల మొబైల్ ఫోన్లకు అనధికారిక సందేశాలు వచ్చినట్లు గుర్తించారు. వాటిని నమ్మి బ్యాంకులకు వెళ్లిన రైతులకు ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో నిరాశ ఎదురైంది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వ్యవసాయ శాఖ స్పందించింది.

అధికారిక పోర్టల్ నుంచి వెళ్లలేదు

రైతులకు అధికారిక సమాచారాన్ని పంపించేందుకు వ్యవసాయ శాఖ సీ-డాక్ ఎస్ఎంఎస్ సర్వీస్ పోర్టల్‌ను వినియోగిస్తోంది. అయితే, రైతులకు వచ్చిన సందేశాలను ఆ పోర్టల్ పంపలేదని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి స్పష్టం చేశారు. శాఖ పేరును దుర్వినియోగం చేస్తూ,



ఎస్ఎంఎస్ సమాచార వ్యవస్థపై ప్రజల్లో అపోహలు కలిగించేలా వ్యవహరించడంపై ఆయన సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేశారు.

మూలాలపై దర్యాప్తునకు విజ్ఞప్తి

రైతులకు వచ్చిన సందేశాలు ఎక్కడి నుంచి పంపించారు? వాటి వెనుక ఎవరున్నారు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని సైబర్ క్రైమ్ విభాగాన్ని వ్యవసాయ శాఖ కోరింది. సీ-డాక్ ఎస్ఎంఎస్ సర్వీస్ పోర్టల్ దుర్వినియోగానికి గురైందా? అనే కోణంలోనూ పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. ఇలాంటి నకిలీ సందేశాల వల్ల ప్రభుత్వం, రైతు భరోసా పథకంపై ప్రజల్లో విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. రైతులు, ప్రజలు ఇటువంటి సందేశాలను నమ్మవద్దని, అధికారిక సమాచారం ద్వారానే పథకం వివరాలను నిర్ధారించుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి సూచించారు.

దామోదర-లక్ష్మీకాంత రావులపై మహేష్ గౌడ్ సీరియస్ !

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ శృతిమించుతున్న గ్రూపు తగాదాలు, బాహాటంగా రచ్చకెక్కుతున్న క్రమశిక్షణా రాహిత్యంపై టీపీసీసీ నాయకత్వం గట్టిగా దృష్టి సారించింది. పార్టీ నేతల వివాదలా? పార్టీ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీస్తోందని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయా? పార్టీ సంస్థాగత నియామకాల విషయంలో నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు చివరకు బహిరంగ ఘర్షణకు దారితీసిందా? ఢిల్లీలోని ఓ ప్రముఖ హోటల్ వేదికగా చోటుచేసుకున్నట్లు ప్రచారంలోకి వచ్చిన ఘటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు రైతుల సమస్యలు, మరోవైపు పార్టీ వ్యవహారాలు.. వీటన్నిందినీ పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఢిల్లీలోనే పరస్పరం తలపడినట్లు వస్తున్న వార్తలు పార్టీ ప్రతిష్ఠకు సవాలుగా మారాయి.పార్టీ అధికారంలో ఉన్న వేళ నేతలు సంయమనం పాటించాల్సింది పోయి.. వ్యక్తిగత ఆధిపత్యం, నామినేటెడ్ పదవులు, నియోజకవర్గ వ్యవహారాలపై పరస్పరం దాడులకు దిగడంపై ఆయన సీరియస్ అయ్యారు. అంతర్గత క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై ఎంతటి స్థాయి నేతలైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తూ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావుల వివాదాన్ని టీపీసీసీ చీఫ్ తీవ్రమైన అంశంగా పరిగణించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా హోటల్ లాబీలో డీసీసీ అధ్యక్ష పదవి, సంస్థాగత నియామకాల విషయంలో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి, సహచర ఎమ్మెల్యేల ముందే బాహాబాహీకి దిగే స్థాయికి వెళ్లడం పార్టీ వర్గాల్లో పెను దుమారం రేపింది. తోటి ఎమ్మెల్యేల సమక్షంలో మంత్రి దామోదర తనపై తీవ్ర పదజాలంతో దూషణలకు దిగారని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు ఇప్పటికే పీసీసీకి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పార్టీ హైకమాండ్ దృష్టికి కూడా వెళ్లింది. ఈ వివాదంపై పూర్తి విచారణ జరిపేందుకు బుధవారం నాడు గాంధీ భవన్‌కు స్వయంగా హాజరుకావాల్సిందిగా మంత్రి దామోదర, ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావులకు పీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు.మంత్రి, ఎమ్మెల్యే వివాద పరిష్కారం తర్వాత.. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస క్రమశిక్షణా ఉల్లంఘనలపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని పీసీసీ నిర్ణయించింది. ఢిల్లీలోని శాంగ్రిలా హోటల్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు సమాచారం. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల నియామకాలకు సంబంధించి ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. తమ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న పట్టుదల, పార్టీ పదవుల పంపకాలపై అసంతృప్తి ఈ వివాదానికి కారణమన్న ప్రచారం జరుగుతోంది.ఈ క్రమంలో హోటల్ లాబీలోనే ఇద్దరి మధ్య మాటామాటా పెరిగినట్లు సమాచారం. 'రూములో వేసి నీ గురించి ఏం అనుకుంటున్నావు?' అంటూ మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో ఇద్దరూ పరస్పరం దాడికి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకరినొకరు కొట్టుకునే స్థాయికి వివాదం వెళ్లిందన్న వార్త రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.

ఇతర ఎమ్మెల్యేల ముందే అవమానం?

ఈ ఘటన సమయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఓ సీనియర్ జర్నలిస్ట్ అక్కడే ఉన్నట్లు సమాచారం. ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో మంత్రి తనను దూషించి అవమానించారని లక్ష్మీకాంతరావు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఆయన ఇప్పటికే పీసీసీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా పార్టీ అధిష్ఠానానికి కూడా ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఈ వ్యవహారం నిజంగా ఎంతవరకు వెళ్లింది? ఇద్దరు నేతల మధ్య వివాదానికి అసలు కారణాలేమిటి? పార్టీ పెద్దలు ఈ అంశాన్ని ఎలా పరిష్కరిస్తారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయిఈ ఘటన రాజకీయంగా మరో కీలక చర్చకు తెరలేపింది. తెలంగాణలో రైతులు వివిధ సమస్యలతో సతమతమవుతున్న సమయంలో అధికార పార్టీ నేతలు మాత్రం పార్టీ పదవులు, వర్గ రాజకీయాల కోసం ఢిల్లీలోనే ఘర్షణలకు దిగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు తమలో తాము ఆధిపత్య పోరుకు దిగడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి, ప్రజల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే మధ్యే సఖ్యత లేకపోతే పార్టీ కేడర్‌కు ఎలాంటి సందేశం వెళ్తుందన్నది మరో ప్రశ్న. జిల్లా స్థాయి పార్టీ పదవుల విషయంలోనే నేతలు సంయమనం కోల్పోతే, ప్రభుత్వ పాలనలో సమన్వయం ఎలా ఉంటుందన్న విమర్శలకు ఈ పరిణామం అవకాశం కల్పిస్తోంది.

అధిష్ఠానం జోక్యం తప్పనిసరేనా?

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు కొత్తేమీ కాకపోయినా, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అంతర్గత విభేదాలు ఇలాంటి స్థాయికి చేరుతున్నాయన్న ప్రచారం పార్టీకి ఇబ్బంది కరంగా మారింది. ఈ వివాదం పీసీసీ పరిధిలోనే ముగుస్తుందా? లేక ఢిల్లీ పెద్దల వరకు చేరుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.డీసీసీ అధ్యక్షుల నియామకాల కోసం మొదలైనట్లు చెబుతున్న వివాదం ఇప్పుడు మంత్రి, ఎమ్మెల్యే మధ్య వ్యక్తిగత ఘర్షణగా మారిందన్న వార్త కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. రైతుల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో నేతల మధ్య ఈ తరహా పరిణామాలు చోటుచేసుకోవడం పార్టీకి రాజకీయంగా ఎంతమేర నష్టం కలిగిస్తుందో వేచి చూడాలి.హోటల్‌లో జరిగినట్లు ప్రచారంలో ఉన్న ఘర్షణకు సంబంధించి ఇరువురు నేతల అధికారిక స్పందన, స్వతంత్ర ధ్రువీకరణ అందుబాటులోకి వచ్చిన తర్వాత పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.ప్రధానంగా నియోజకవర్గ నిధుల పంపిణీ, స్థానిక సంస్థల సమన్వయం, అధికార వర్గాల బదిలీల విషయంలో మంత్రులపై బహిరంగంగా గళమెత్తుతున్న అసంతృప్త ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల వ్యవహార శైలిపై పార్టీ అధిష్టానం నివేదికలు సిద్ధం చేస్తోంది. మునుగోడు, జడ్చర్ల వంటి స్థానాల్లో సొంత పార్టీ ప్రజాప్రతినిధులే ప్రభుత్వంపై విరుచుకుపడుతుండటం, జిల్లాల్లో డీసీసీ అధ్యక్షుల నియామకాల వేళ వర్గపోరు భగ్గుమంటున్న పరిస్థితులన్నింటినీ సమీక్షించి ఆయా నేతలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు హెచ్చరికలు జారీ చేయనున్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, ఆ ఇళ్లన్నింటిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు.

నవంబర్ 9న కొడంగల్‌లో రైతు సభ

నవంబర్ 7 నుంచి 9 వరకు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి తెలిపారు. నవంబర్ 9న అక్కడ భారీ రైతు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరవుతారని పేర్కొన్నారు.

నవంబర్ 19న ఇందిరమ్మ చీరల పంపిణీ

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పొంగులేటి వెల్లడించారు. అదే రోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబర్ 20 నుంచి 30 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి కుటుంబాల నుంచి దరఖాస్తులు సేకరిస్తాయని వివరించారు. ఈ దరఖాస్తులను తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వీకరిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి, ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. ఇందుకు సంబంధించి తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ చట్టం--2003ను రద్దు చేసేందుకు ఆమోదం తెలిపిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కమిషన్‌లో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులు ఉంటారని చెప్పారు. ఆయా వర్గాల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని వివరించారు.

ఫైర్ సర్వీస్ చట్టానికి సవరణ

తెలంగాణ ఫైర్ సర్వీస్ చట్టం--1999కు సవరణలు చేసేందుకు ఆర్డినెన్స్ జారీ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలకు కారణాల గుర్తింపు, విపత్తుల సమయంలో వేగంగా స్పందించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అగ్నిమాపక శాఖ చేపట్టాల్సిన చర్యలను కూడా చట్టంలో పొందుపరచనున్నట్లు చెప్పారు.

సర్వే అప్పీల్ గడువు 30 రోజులకు కుదింపు

తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం--1923లోని సెక్షన్ 12(ఏ)ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సర్వే, సరిహద్దులకు సంబంధించి జారీ చేసే నోటీసులపై అప్పీల్ చేసుకునే గడువును ప్రస్తుతమున్న 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించాలని నిర్ణయించినట్లు మంత్రులు వెల్లడించారు.

గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

పాస్‌ల జారీ ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమ్మిట్‌కు ముందుగానే ప్రతినిధులకు అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితో పాటు భద్రతా అధికారిని నియమించాలని, భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

పర్యాటక రంగానికి అంతర్జాతీయ గుర్తింపు

తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేసేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా సమ్మిట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలన్నారు. వాతావరణ మార్పులపై ప్రత్యేక చర్చ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

విద్యా రంగంపై ప్రత్యేక చర్చలు

తెలంగాణ విద్యా రంగ ప్రగతిని నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ స్థాయి వరకు ప్రతిబింబించేలా సమ్మిట్‌లో చర్చలు, ప్రదర్శనలు ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గ్లోబల్ సమ్మిట్‌కు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమ్మిట్‌ను విజయవంతం చేయాలని ఆదేశించారు.

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో సమ్మిట్

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనగా ఈ సదస్సును నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పండుగ

మరోవైపు దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారుల సొంతింటి సంతోషంలో భాగస్వామిని అవుతానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని ఆదేశించారు.

తెలంగాణకు కేంద్రం భారీ వరం..

-మొదటిపేజీ తరువాయి



ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం రూ.873 కోట్ల మేర ఆర్థిక సాయం అందించనుంది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మార్కెట్ లింక్డ్ ఫైనాన్సింగ్ విధానంలో వీటిని అమలు చేయనున్నారు.

ఐదు కీలక ప్రాజెక్టులివే

హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టు రెండో, మూడో దశ పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పనులకు రూ.1,922 కోట్ల వ్యయం అంచనా వేశారు. వరంగల్‌లో సమగ్ర వరద నీటి కాల్వల వ్యవస్థ అభివృద్ధికి రూ.1,465 కోట్లు కేటాయించారు. పురాతన వరంగల్ కోట కందకం పునరుద్ధరణకు రూ.209 కోట్లు, హనుమకొండ కోర్ ఏరియా అభివృద్ధికి రూ.168 కోట్లు, అలంపూర్ వారసత్వ పర్యాటక ప్రాంత అభివృద్ధికి రూ.57 కోట్లు కేటాయించారు.

మార్కెట్ లింక్డ్ ఫైనాన్సింగ్ విధానం

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిబంధనల ప్రకారం ప్రాజెక్టుల మొత్తం వ్యయంలో కేంద్ర ప్రభుత్వ వాటా 20 నుంచి 25 శాతం వరకు ఉండనుంది. మిగతా నిధుల్లో సుమారు 50 శాతం రుణాలు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) వంటి మార్గాల ద్వారా సమీకరించనున్నారు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత కార్పొరేషన్లు లేదా మున్సిపాలిటీలు భరించనున్నాయి.

గతంలోనూ రూ.5,674 కోట్ల పనులకు ఆమోదం

గతంలో జరిగిన జాతీయ అపెక్స్ కమిటీ సమావేశంలోనూ తెలంగాణకు చెందిన మూడు ప్రాజెక్టులకు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.5,674 కోట్ల పనులకు ఆమోదం లభించింది. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.4,674 కోట్లు, కరీంనగర్‌లో పార్కులు, చెరువుల అభివృద్ధికి రూ.840 కోట్లు, ఖమ్మంలో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ కేంద్రం నిర్మాణానికి రూ.160 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఆ పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

ఆదిలాబాద్ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్‌కు గ్రామంలో ఘన సన్మానం



సికె.న్యూస్. ఇచ్చోడ ఆదిలాబాద్: గుజరాత్‌లోని కేవాడియా (ఏక్తా నగర్)లో ఇటీవల నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలకు ఆదిలాబాద్ జిల్లా నుంచి ఏకైక ప్రతినిధిగా హాజరైన ఇచ్చోడ మండలం బోరీగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్‌కు స్వగ్రామంలో ఘన స్వాగతం లభించింది.


దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతంగా తిరిగి గ్రామానికి చేరుకున్న ఆసిఫ్ ఖాన్‌ను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఎంతో ఆత్మీయంగా ఆహ్వానించారు. జిల్లా స్థాయి నుంచి ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకుని, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చినందుకు గాను గ్రామస్థులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేవాడియాలో జరిగిన జాతీయ ఐక్యతా దినోత్సవంలో పాల్గొనడం, అక్కడ జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వీక్షించడం మరువలేని అనుభూతిని ఇచ్చిందని అన్నారు. తనపై నమ్మకంతో ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినందుకు, తిరిగి వచ్చిన తర్వాత ఇంతటి అభిమానాన్ని చాటిన గ్రామస్థులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకిటి బీమ్ రెడ్డి, కుంట రాజేశ్వర్ రెడ్డి, బద్దం వెంకట నరసింహారెడ్డి, దేరే రత్నాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కుంట ప్రవీణ్ రెడ్డి, బద్దం మచ్చేందర్ రెడ్డి, ఇటడి లక్ష్మారెడ్డి,బద్దం శరత్ రెడ్డి, కరోబరీ వెంకటస్వామి, మల్లన్న గ్రామ ప్రముఖులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి వెనుక బాత్రూం లో గంజాయి మొక్క పెంపకం

- గంజాయి మొక్కను గుర్తించి స్వాధీనం చేసుకున్న బోథ్ పోలీసులు
- నిందితుడిపై చీణూూ చట్టం ప్రకారం కేసు నమోదు
- బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం

సికె.న్యూస్.బోథ్బోథ్ మండలం సోనాల గ్రామంలో ఒక వ్యక్తి తన ఇంటి వెనుక ఉన్న బహిరంగ బాత్రూమ్ ప్రదేశంలో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోథ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.



ఈ తనిఖీలలో సోనాల గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి వెనుక పెరట్లో ఒక గంజాయి మొక్కను గుర్తించారు. పరిశీలించి అది గంజాయి మొక్కగా నిర్ధారించారు. మొక్కను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేయడం జరిగింది.నిందితుడు గతంలో గంజాయి సేవించే అలవాటు ఉండటంతో గంజాయి విత్తనాలను సేకరించి, డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రహస్యంగా మొక్కను పెంచుతున్నట్లు విచారణలో వెల్లడించాడు. ఈ ఘటనపై నిందితుడిపై చీణూూ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

నిందితుడి వివరాలు:
చౌహాన్ జైపాల్ సింగ్ (44), ం/శీ నారాయణ్ సింగ్, సోనాల గ్రామం, బోథ్ మండలం.

అమరవీరుల ఆశయాలను సాధిద్దాం

అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి కా(మేడ్ పుల్లన్న



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: మురళి : అమరవీరుల స్మారక సభల లో భాగంగా గంగారం మండలం పుట్టల భూపతి తండాలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పుల్లన్న ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో దోపిడీ పీడన అసమానతలు లేని నూతన సమాజం కోసం కొనసాగిన భారత విప్లవోద్యమంలో అనేకమంది అమరులు కావడం జరిగింది. వారి త్యాగాల ఫలితంగా నేడు ప్రజలు అనేక సమస్యలను పరిష్కరించుకొని పోడు భూములను సాధించుకున్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకపోవడంలో భాగంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే నవంబర్ 7న సాయంత్రం ఏడు గంటలకు కొత్తగూడలో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, నిర్మల, లక్ష్మణ్, చందు, లక్ష్మి, వినోద, శ్రీను, వెంకన్న, సంజీవరావు, ప్రశాంత్, పాండు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా గంజాయి స్పెషల్ డ్రైవ్

- తెల్లవారుజామున 5 గంటల నుండి 90 మంది అనుమానితుల ఇళ్లలో తనిఖీలు
- యూరిన్ డ్రగ్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ
- గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం
- మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక గంజాయి తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఆదిలాబాద్, ఉట్నూర్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం ఉన్న వ్యక్తులు, గతంలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల ఇళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా మొత్తం 90 మందిని తనిఖీ చేయగా, ప్రత్యేక డ్రగ్ టెస్టింగ్ కిట్లు, యూరిన్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత జిల్లానే లక్ష్యం.. యువత భవిష్యత్తే మా బాధ్యత.

నాగులవంచలో కోతుల బెడద!

- వందల సంఖ్యలో గ్రామంపై కోతుల దండయాత్ర
- ఇళ్లలోకి చొరబాటు.. ప్రజలపై దాడులు
- భయాందోళనలో గ్రామస్థులు.. అధికారులు స్పందించాలి

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నవంబర్ 05... చింతకాని మండల పరిధిలో ని నాగులవంచ గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. వందల సంఖ్యలో కోతులు గుంపులుగా గ్రామంలో సంచరిస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా, అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న ప్రజలపై దాడులకు దిగుతుండటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.గ్రామంలోని వీధులు, ఇళ్ల పరిసరాలు, ఇంటి పైకప్పులపై కోతులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఇళ్ల తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వంటగదుల్లోకి చొరబడి ఆహార పదార్థాలను చిందరవందర చేయడం, ఇంట్లోని వస్తువులను పడేయడం, చేతికి అందిన వస్తువులను ఎత్తుకెళ్లడం వంటి చర్యలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. వీధుల్లో ఒంటరిగా వెళ్లేవారిని కోతులు వెంటపడటం, ఆహార పదార్థాలు చేతిలో కనిపిస్తే లాక్కోవడానికి ప్రయత్నించడం, ఎదురు తిరిగితే దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రమాదకరంగా మారిన కోతుల సంచారం



కోతుల సంఖ్య భారీగా పెరగడంతో గ్రామంలో సాధారణ జనజీవనం కూడా ఇబ్బందులకు గురవుతోంది. ఇంటి ఆవరణల్లోకి, పెరట్లోకి చొరబడుతూ నిత్యావసర వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. ప్రజలు తమ ఇళ్ల వద్ద కూడా స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడుతోంది.

అధికారులు తక్షణమే స్పందించాలి

కోతుల బెడద నుంచి గ్రామస్థులకు విముక్తి కల్పించేందుకు అటవీశాఖ అధికారులు, సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. నిపుణుల సహాయంతో కోతులను సురక్షితంగా పట్టుకుని తగిన పునరావాస చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కోతుల సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాగులవంచ గ్రామంలో కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి వేళల్లో రైతుల వ్యవసాయ మోటార్లను చోరీ చేస్తున్న ముఠా..

- ఈ ముఠా సమాచారం తెలిసినవారు
- చింతకాని ఎస్ఐ నరేష్ కి సమాచారం అందించగలరు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :గత కొంతకాలంగా ఒక ముఠా చింతకాని మండలంలోని పలు గ్రామాల రైతుల యొక్క వ్యవసాయ మోటార్లను చోరీ చేస్తున్నారు. ఈ తరహాలోనే ఈ నెల 31వ తేదీన చిన్న మండవ గ్రామంలోని వ్యవసాయ మోటార్ల ను చోరీ చేసి ఒక ఆటోలో వెళ్తున్న దృశ్యాలను సీతంపేట గ్రామంలోని సిసి రికార్డులో ఆటో మరియు నలుగురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డట్లు అనుమానాలు. ఈ ముఠాపై సమాచారం తెలిసిన వారు ఎవరైనా చింతకాని ఎస్ఐ నరేష్ కి సమాచారాన్ని ఇవ్వగలరు.

ఈ కింది నంబర్లను సంప్రదించి పోలీసు వారికి సమాచారాన్ని ఇవ్వగలరు.
8712659152,
8712659153.



యువకుడు కనబడుట లేదు,



భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు,

సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన దండమైన నాగరాజు వయస్సు (35) తండ్రి రామయ్య, కులం యాదవ్ పదిరోజుల క్రితం తన భార్యతో సంసార విషయంలో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు తిరిగి రాకపోవడంతో అతని గురించి చుట్టుపక్కల వెతికిన మరియు బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో గురువారం అతని భార్య వర్ధం యాదమ్మ ఫిర్యాదు మేరకు, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం

- పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి అచ్చయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని పాతర్లపాడు గ్రామ సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి అచ్చయ్య అన్నారు.

పాతర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువుపట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి అభిరుచులు, చదువులో పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించి, వారి విద్యా పురోగతిపై తల్లిదండ్రులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మామిడి చెట్ల అక్రమ నరికివేత నలుగురు ఫారెస్ట్ సిబ్బంది సస్పెన్షన్!



సికె న్యూస్ నవంబర్ 5మహబూబాబాద్ జిల్లా (పతినిధి:మురళి : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పరిధిలో అక్రమంగా మామిడి చెట్లను నరికివేసిన వ్యవహారం ఫారెస్ట్ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ శాఖ ఉన్నతాధికారులు నలుగురు కింది స్థాయి ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేశారుఅయితే, అసలు నిందితులను తప్పించి కేవలం కింది స్థాయి సిబ్బందిపైనే చర్యలు తీసుకోవడంపై స్థానికులు, అటవీ శాఖ ఉద్యోగులలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

వివరాల్లోకి వెళితే

గూడూరు మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మామిడి చెట్లను అక్రమంగా నరికివేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ జరిపిన ఉన్నతాధికారులు, విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో నలుగురు కింది స్థాయి అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పైస్థాయి అధికారుల పాత్రపై ఆరోపణలు

ఉన్నతాధికారుల సస్పెన్షన్ వేటుపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరుగుతున్నా పైస్థాయి అధికారులకు తెలియకుండా ఉండే అవకాశం లేదని, వారి అండదండలతోనే ఈ దందా సాగిందని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. నిజమైన సూత్రధారులైన ఉన్నతాధికారులను విచారించకుండా, కింది స్థాయి ఉద్యోగులను బలిపశువులను చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిస్తున్నారు

18 లక్షల విలువచేసే 100 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.

- జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన మొబైల్ ఫోన్లు.
- మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.
- ప్రత్యేక బృందంతో పోయిన సెల్ఫోన్ లు తిరిగి రాబట్టే ప్రక్రియ.
- పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, రిమ్స్ ప్రదేశాలలో ప్రత్యేక చర్యలు.
- ఇప్పటివరకు 1800 మొబైల్ ఫోన్స్ తిరిగి అందజేత.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



సికె.న్యూస్. ప్రతినిధి.అదిలాబాద్ మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ప్రస్తుత సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే ప్రజూం://ఽఽఽ.ఽవఱతీ.స్వశజ.ఱఱ అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వీరు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి నెలరోజుల వ్యవధిలో 100 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. గత 18 నెలల్లో ఈ బృందం దాదాపు 1800 మొబైల్ ఫోన్స్ లను తిరిగి బాధితులకు అందజేసింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 100 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఒకవేళ ఎప్పుడైనా ప్రజలు, బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఎడల వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ దొంగతనాలు జరిగే క్రమంలో వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ లు మహేష్, పి గోపి కృష్ణ, రియాజ్, మజీద్, అన్వేష్, నవనీత్, జుబేర్ మరియు ఇజాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండలంలో చేయూత పింఛన్ దరఖాస్తుల పరిశీలన,

- క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య.
- ఎంపీడీవో చెన్నరెడ్డి,



సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండలంలోని చందాయిపేట, పెద్ద శివునూరు, చిన్న శివునూరు గ్రామపంచాయతీలో చేయూత పింఛన్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో చిన్నారెడ్డి, సూపరింటెండెంట్ రాంమోహన్ పాల్గొని పింఛన్ దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. దరఖాస్తుదారుల అర్హతలు, సమర్పించిన పత్రాలు, ఇతర వివరాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు అందేలా చూస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, చేగుంట మండల గ్రామ పంచాయతీల కార్యదర్శులు కృష్ణ, రాజు, శ్రీకాంత్, మరియు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కేవలం 3 గంటల్లో తప్పిపోయిన బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఇచ్చోడ పోలీసులు

- ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు
- ఇచ్చోడ--నిర్మల్ బైపాస్ వద్ద బాలికను గుర్తించి రక్షించిన పోలీసులు
- పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఖూూ
- ఇచ్చోడ ఎస్హెచ్ఓ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్



సికె.న్యూస్. ఇచ్చోడా:ఇచ్చోడ మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక పలు కారణాలతో గురువారం ఉదయం 7 గంటల సమయంలో పాఠశాల నుంచి బయటకు వెళ్లిపోయింది. పాఠశాల సిబ్బంది బాలిక కోసం పాఠశాల పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఉదయం 9:30 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్ రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు వేగంగా తనిఖీలు నిర్వహిస్తూ ఇచ్చోడ--నిర్మల్ బైపాస్ వద్ద ఉన్న ఓ గ్యారేజ్ సమీపంలో తన బంధువుల ఇంటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బాలికను మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో గుర్తించి సురక్షితంగా రక్షించారు. విచారణలో బాలికకు చదువు మీద ఆసక్తి తక్కువగా ఉన్నట్లు అనిపించింది అని తెలిపారు.అనంతరం బాలికను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను కేవలం మూడు గంటల్లోనే సురక్షితంగా గుర్తించి అప్పగించిన పోలీసులకు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బాలికను సురక్షితంగా రక్షించడంలో చురుకుగా వ్యవహరించిన ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్, ఎస్సై చిన్న గంగన్న, పోలీస్ సిబ్బంది సంజీవ్, గణేష్ తదితరులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఖూూ ప్రత్యేకంగా అభినందించారు.పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించినప్పుడు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

వలిగొండ మండలంలో పలు గ్రామాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి -- ఎంపీడీవో జలంధర్ రెడ్డి



సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు నవంబర్ 5.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట, నర్సాయిగూడెం, రెడ్లరేపాక, పహిల్వాన్పురం, నాతాళగూడెం, లింగరాజుపల్లి గ్రామాల్లో వలిగొండ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతుల సమక్షంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఏపీఎం ఆంజనేయులు, సీసీ సిబ్బంది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించి మార్కెట్లో మంచి ధర పొందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఇన్చార్జీలు తుమ్మల సంతోష్, రాణి, శీల రేణుక, మౌనిక, ఉమా, రమాదేవి, పారిజాత, కాట బాలరాజు, పి. బాలస్వామి, లావణ్య, వార్డు సభ్యుడు మహేష్ పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు రాచకొండ కృష్ణ, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు- పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి:

గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు.
ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవడంతో పాటు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలు సెల్ఫోన్లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు, సినిమాల ప్రభావానికి దూరంగా ఉంచి మంచి నడవడికతో పెంచాలని కోరారు.
అనంతరం ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లల చదువులో తల్లిదండ్రులు కూడా భాగస్వాములై ఇంటి వద్ద చదువుపై శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల మార్కుల వివరాలను తల్లిదండ్రులకు చూపించి వారి సంతకాలు తీసుకుంటూ, చదువుతో పాటు ఆటలు, ఇతర కార్యక్రమాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నాగ సీతారత్నం, నరాల జానకి, వార్డు సభ్యులు చాపలమడుగు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొత్తూరు మండల్ బోర్ కమిటీ అధ్యక్షురాలుగా పవిత్ర జయేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ పవిత్ర జలంధర్ రెడ్డి రెడ్డి కొత్తూరు మండల్ కమిటీ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన పవిత్ర బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు కమిటీ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పవిత్ర తెలిపారు తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగేపల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు కొత్తూరు మండలం నూతన కమిటీగా నియమించారు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోని మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సభ్యుల మండల కమిటీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సురేష్ రంగారెడ్డి జిల్లా కో ఇన్చార్జ్ మల్లేష్ షాద్నగర్ తాలూకా అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు కొత్తూరు మండలం నూతన వార్డు సభ్యులకు ఫోరం అధ్యక్షులుగా కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షురాలుగా చిర్ర సంతోషం అలుస్తుందని రావు ఉపాధ్యక్షులు రాందాస్ నాయక్ వేదాంత చారి రాములు నాయక్ శ్రీనివాస్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్గా సప్నా సదానందం ప్రధాన కార్యదర్శిగా దీక్ష నాయక్ కుమారు కార్యకర్తలు స్రవంతి మైఖేల్ మండల కార్యదర్శి అభ్యసనలతో జనార్దనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోరం బలోపేతం వాడు మెంబర్ సమస్యల పరిష్కారం గ్రామాలలో ప్రజలు ఎన్నుకుంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం తదితర అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా పవిత్ర జలంధర్ రెడ్డి మాట్లాడుతూ వార్డ్ మెంబర్లకు మరింత కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ మండల అధ్యక్షుడు సువర్ణ మురళి నాయక్ నందిగామ మండల కమిటీ అధ్యక్షుడు సురేష్ కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల వాడు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రామకృష్ణాపురంలో.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన. మండల అధికారులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన లబ్ధిదారుల ఇళ్లకెళ్లి పరిశీలించిన ఎండిఓ. శ్రీనివాసరావు. హౌసింగ్ ఏఈ సుప్రియ లబ్ధిదారు ఇళ్ళకి వెళ్లి స్వయంగా పరిశీలించిన అధికారులు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రామారావు. పంచాయతీ సెక్రెటరీ మురళి. గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. బెల్లం చిన్న పుల్లయ్య. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

లింగరాజుపల్లిలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు మద్దతు ధర కల్పించడమే లక్ష్యం -- సర్పంచ్ బోడిగే లింగస్వామి



సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు నవంబర్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ, సంబంధిత అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ పంచాయతీగా "ఇల్లూరు" ఎంపిక..

పీఎం ఏ జె ఏ వై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీగా ఇల్లూరు సెలెక్ట్

కులమత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి..


ఇల్లూరు ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం పట్ల కృషి చేసిన కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక సోదరికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

మధిర నవంబర్ 05 (సికె న్యూస్)

మధిర మండలంలో నెంబర్ వన్ గ్రామంగా ఇల్లూరు ను ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచి గ్రామ ప్రజలు.

కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల్లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు ఇతర వాటిలి పరిగణలోకి తీసుకొని గ్రామపంచాయతీలను పీఎం ఏ జె ఏ వై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీలను ఎంపిక చేయటం జరిగింది దానిలో భాగంగా మధిర మండలం నుండి ఇల్లూరు గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామంలోని కులమత రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేపట్టి ఆదర్శ గ్రామంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం పట్ల కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సహకరించిన జిల్లా, మండల అధికారులకు సర్పంచి చేకూరి ఆదిలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుంది

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలి -- రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 5.తెలంగాణ ఉద్యమకారుడు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న అన్నారు. గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా జోగు అంజన్న మాట్లాడుతూ లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయడం, ఉద్యమకారుల వివరాల కోసం వెబ్‌సైట్ ప్రారంభించకపోవడం వల్ల ఉద్యమకారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు అనేక సమస్యలతో ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రభుత్వానికి ప్రజల్లో భంగపాటు తప్పదని జోగు అంజన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుండు దయానంద్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ జగన్ యాదవ్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ ఉద్యమ నాయకుడు నందగిరి రజినీకాంత్, సంజీవరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీసాల సప్నా సదానంద బాధ్యతలు అప్పగింత



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ మీసాల సప్న సదానందంకి బాధ్యతలు అప్పగింత వాడు మెంబర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన మీసాల సప్న సదానందం కు నాయకులు అధికారకంగా నాయకులు కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని మీసాల సప్న తదానందం వార్డ్ మెంబర్లకు తెలిపారు వార్డ్ మెంబర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను ఎంచుకున్నందుకు మీసాల సప్న సదానందం ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పలువురు నాయకులకు కార్యకర్తలకు ఆమె శుభాకాంక్షలు తెలియపరిచారు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారుద

ప్రకృతి వైపరీత్యాలకు ఆందోళన చెందుతున్న అన్నదాతలు...

మురుసు తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన వరి పంట నేలకొరిగిన మిరప, మునగా తోటలు.



మధిర నవంబర్ 05 (సికె న్యూస్)మురుసు తుఫాను ప్రభావంతో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం పరిధిలోని పలు గ్రామాల్లో నీట మునిగిన వరి పంట, నేలకొరిగిన మిరప, మునగా తోటలకు నష్టం వాటిల్లిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అన్నారు.మండల పరిధిలోని నర్సింపురం గ్రామంలో వరి పంట నీట మునిగి నేలకొరిగిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ పక్క ఎల్ నినో ప్రభావంతో పత్తి దిగుబడి రాలేదని మిరప తోటలు ఆశాజనకంగా లేవని ఈ వర్షాభావ పరిస్థితులకు తగ్గించి సాగు చేసిన వరి పంట మురుసు తుఫాను వల్ల నీట మునిగి వరి,నేలకొరిగిందని మిరప,మునగా తోటల రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం పై ప్రాథమిక క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సర్వే చేసి పంట నష్టానికి సంబంధించిన వివరాలు రైతులను అడిగి తెలుసుకోని నివేదికలను ప్రభుత్వానికి పంపించి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి అన్నదాతలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లమోతు హనుమంతరావు , అంగోతు వెంకటేశ్వర్లు, చిత్తరు కిషోర్, షేక్ గాలిబ్, రాజు,దివ్వెల వీరఆంజనేయులు, సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నిశ్చితార్థ వేడుక.. వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ వీరబాబు, బీఆర్ఎస్ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన మడిపల్లి నాగయ్య -- తులిసమ్మ దంపతుల కుమార్తె కోటేశ్వరి, అలాగే చీమలదారి వెంకటనారాయణ దంపతుల కుమార్తె నికిత -- వినీత్ గౌడ్‌ల వివాహ నిశ్చితార్థ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఖమ్మం పట్టణంలోని మారెమ్మ గుడి సమీపంలో గల 'అమ్మ ఫంక్షన్ హాల్'లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఈ వేడుకను వైభవంగా నిర్వహించారు.

ఈ శుభకార్యానికి తిరుమలాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ చాపలమడుగు వీరబాబుతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జంటను అక్షతలు వేసి దీవించి, ఆశీర్వచనాలు అందజేశారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమకారుడు గోదా రవీందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు బండి రామారావు, గోగుల నరసింహారావు, బండి సైదులు, సువర్ణ, కంటి నాగేశ్వరరావు, బండి యాకోబు, బండి గోపీనాథ్, మరీదు రాము, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి పెంటయ్య, చాపలమడుగు సైదులు, మడిపల్లి శీను తదితరులు పాల్గొని వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

రావూరి రాము శివ నాగ కుమారి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన మధిర స్విమ్మర్స్

మధిర నవంబర్ 05(సికె న్యూస్)మధిర రెడ్డి గార్డెన్ నందు మాటూరు పేట ఎంపీటీసీ టిఆర్ఎస్ నాయకులు రావూరి రాము శివ నాగ కుమారి కుమార్తె వీణ సంయుక్త వెంకట సాయి తేజ నిశ్చితార్థ వేడుకకు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు హాజరై నూతన జంటను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరే ళ్లు కలకాలం కలిసి ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించిన వారిలో జంగా శ్రీనివాస్ రెడ్డి భూసా కోటేశ్వరరావు కలర్స్ పాషా శీలం శ్రీనివాసరెడ్డి యరమల కోటిరెడ్డి వేమిరెడ్డి పిచ్చిరెడ్డి (ఫైర్) ఎల్వీ రెడ్డి సముద్రాల ఉపేందర్ తదితరులు ఉన్నారు



దండారి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్ష ఎస్పీ మహాజన్



ఆదివాసులతో కలిసి సంప్రదాయ నృత్యం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్ష జిల్లా ఎస్పీ అఖిల్ మాజన్. నృత్యాలు

సికె.న్యూస్. సిరికొండ:నేడు సిరికొండ .మండల రీమా గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయ పండుగైన దండారి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దండారి కళాకారులతో కలిసి సంప్రదాయ నృత్యం చేసి ఉత్సవాల్లో సందడి చేశారు. కళాకారులు సంప్రదాయ వేషధారణలో చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంద.మకరందు. ఐపీఎస్ ఉట్నూరు ఏ ఎస్ పి. రుత్విక్‌సాయి కొట్టే. జిల్లా అధికారులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

రాయపూడి దంపతుల నూతన గృహప్రవేశం



సి కే న్యూస్.మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో రాయపూడి శ్రీను -- విజయకుమారి.కుమారుడు రాజేష్. నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, ఆడపడుచులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వివాహ వేడుకకు హాజరైన కొత్తపల్లి గురుప్రసాద్



మధిర నవంబర్ 05 (సికె న్యూస్)మధిర యస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నేడు జరిగిన డివిజనల్ ఇంజనీర్ వెల్లంకి బాబు రావు కుమార్తె వివాహానికి హాజరైన ఉద్యోగ సంఘాల జేవీసీ నాయకులు,,గురుఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్,
నేడు జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గురుప్రసాద్ తో పాటు రిటైర్ ఏయస్సై మడుపల్లి బాబు, రిటైర్ హెడ్మాస్టర్ ఇనపనూరి ప్రదీప్ కుమార్, మోదుగు మోహన్ రావు, కోట ఆదినారాయణ, కారుమంచి దయాకర్,వెల్లంకి జైపాల్, డాక్టర్ భాస్కర్ రావు, క్రిస్టోఫర్,, జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే కొత్తూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో ఉండేది ఎక్కడ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో లేకుండా పెద్ద షాపూర్ లో నిర్వహించారు కొత్తూరు పేరుతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు ట్రాఫిక్ పోలీసులు సేవలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయని ప్రశ్నలు స్థానికంగా చర్చని అంశంగా మారుమోగుతున్నాయి కొత్తూరు మండల ప్రజలకు అత్యవసర సమయంలో ట్రాఫిక్ పోలీసులను సంప్రదించడం సులువుగా ఉండా స్టేషన్ పరిధిలోని ప్రజలకు సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు పేరుకే కొత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నివాసం మాత్రం పెద్ద షాపూర్ లోనా ప్రజల్లో చర్చ మొదలవుతుంది ఈ అంశంపై ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కొత్తూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు

మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బొగ్గుల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మధిర నవంబర్ 05 (సికె న్యూస్)మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భాస్కర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.
బొగ్గుల భాస్కర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!

శరత్ ఆర్తో అండ్ స్పైన్ కేర్ హాస్పిటల్ ప్రారంభం

| డాక్టర్ మందడపు శరత్ చంద్ర ను అభినందించిన కర్నాటి రామారావు....





మధిర నవంబర్ 05 (సికె న్యూస్)ఖమ్మం నగరంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో డాక్టర్ మందడపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శరత్ ఆర్తో అండ్ స్పైన్ కేర్ హాస్పిటల్‌లి ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఖమ్మం పట్టణంలోని మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు ఇంటి ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కర్నాటి వెంకటేశ్వరరావు, చావా యాదగిరి రావు, సాదినేని వంశీ పాల్గొని డాక్టర్ మందడపు శరత్ చంద్రకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆర్థోపెడిక్ మరియు వెన్నెముక సంబంధిత సమస్యలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఖమ్మం పట్టణంలో నూతన ఆర్తో స్పెయిన్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మధిర మండల కాంగ్రెస్ నాయకులు





మధిర నవంబర్ 05(సికె న్యూస్) మధిర పట్టణానికి చెందిన మందడపు రామకృష్ణ దంపతుల కుమారుడు డాక్టర్ శరత్ చంద్ర ఖమ్మం పట్టణంలో నూతనంగా శరత్ ఆర్తో అండ్ స్పైన్ సెంటర్ ను ప్రారంభిస్తుండగా అట్టి కార్యక్రమానికి హాజరై డాక్టర్ శరత్ చంద్ర ,డా శైలజలి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మండల మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావులి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్‌లి కౌన్సిలర్ శ్రీపాల శెట్టి వెంకట్రావుప్రముఖ న్యాయవాదులు నంబూరు జనార్ధన రావులి కట్టా పూర్ణ చందర్రావులి తేలప్రోలు వెంకట్రావులి చీదిరాల వెంకటేశ్వర్లులి మిరియాల చక్రి తదితరులు ఈ సందర్భంగా ఫోరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ అధునాతన హంగులతో నూతనంగా ఆర్తో సైన్ సెంటర్ ను డాక్టర్ చర్ఫ్ చంద్ర ఏర్పాటు చేయటం చాలాశుభపరిణామని ఈ మధ్య రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది కాళ్లు చేతులు వంటివి విరగడంఅందుబాటులో సరైన వైద్యశాలలు లేకపోవడం వల్ల బాధితులు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి సమస్యను శరత్ చంద్ర ఆస్పత్రి ప్రారంభించడం తో ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అలాగే పేద మధ్యతరగతి వారికి అందుబాటులో వైద్యం ఉండే విధంగా ప్రారంభించడం శుభ పరిణామం అని వారికి శుభాకాంక్షలుతెలియజేస్తున్నానని అన్నారు

మా గ్రామానికి రోడ్డు, పాఠశాల, హెల్త్ సబ్ సెంటర్ ఇవ్వండి..

- "మోడీకుంట ప్రాజెక్ట్ కు పెనుగోలు ఆదివాసీల భూములు తీసుకోవొద్దు.."
- "ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తో కలెక్టర్ ని కలిసిన ఆదివాసీలు.."
- "కర్రేగుట్టలకు రోడ్డు వేసినట్టే పెనుగోలు గ్రామానికి రోడ్డు వేయండి.."
- "మా భూములకు పట్టాలు ఇవ్వండి."
- కర్రేగుట్టల భూములకు అసలైన యజమానులు ఆదివాసీలే."
- "కలెక్టర్ కు వివరించిన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.."
- "ప్రపంచ పటం లో పెనుగోలు గానికి చోటు కల్పించండి."



"వెంకటాపురం సికె న్యూస్ ప్రతినిధి ముల్తాని." రెవిన్యూ అధికారులు కలెక్టర్ ఆదేశాలు లేకుండా, పెసా గ్రామసభలు పెట్టకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా మోడీకుంట ప్రాజెక్ట్ పేరుతో అక్రమంగా భూములు తీసుకుంటున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా మూర్తి జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ఖడే కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గురువారం నర్సింహా మూర్తి పెనుగోలు రైతులతో కలెక్టర్ ను కలిసి వారి సమస్యలు వివరించినట్టు తెలియజేసారు. శాతాబ్దాలు పెనుగోలు గ్రామం లో ఆదివాసీలు అక్కడే ఉంటున్నట్టు కలెక్టర్ కు తెలిపారు. వారసత్వ భూములు ఉన్నాయని అన్నారు. స్వతంత్ర వచ్చి ఎనభై ఏళ్ళు అయినా ఈ గ్రామాన్ని గత పాలకులు నేటి పాలకులు గుర్తించలేదని అన్నారు. విద్య, వైద్యం అందలేదన్నారు. విద్య అందక ఎంతోమంది ఆదివాసీలు అజ్ఞానం లో బ్రతుకు తున్నారని అన్నారు. వైద్యం అందక వందలమంది అకాల మరణం చెందినట్టు కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పటివరకు ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పెనుగోలు ఆదివాసీలకు అందడం లేదన్నారు. అడవులను, కొండలను నమ్ముకొని వాళ్ళు అక్కడ బతుకు తున్నారని, ప్రభుత్వాన్ని నమ్ముకొని కాదని నర్సింహా మూర్తి అన్నారు. ఎనభై ఏళ్ల తర్వాత మోడీ కుంట ప్రాజెక్ట్ కు భూములు కావాలని ఆదివాసీల సాగు భూములు లాక్కొవాలని వాజేడు రెవిన్యూ అధికారులు రహస్య సర్వేలు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. షెడ్యూల్ ఏరియాలో పెసా, 1/70, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలను లెక్క చేయకుండా వాజేడు మండల రెవిన్యూ అధికారులు నియంతల వలె వ్యవహరిస్తున్నట్టు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పెనుగోలు గ్రామ ఆదివాసీల భూములకు రెవిన్యూ పట్టాల తోపాటు, పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలనీ, పెనుగోలు గ్రామానికి రోడ్డు మార్గం వేయాలని, విద్యార్థులకు విద్య అందించాలి, వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ను కోరినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. పాముసూరు, జెల్లా, డోలి, చెలిమల, తడపల, ముకునూరు గ్రామాలకు రెవిన్యూ, పోడు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరినట్టు ఆయన తెలిపారు...త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, పెనుగోలు ఆదివాసీల భూములు తీసుకోకుండా చూస్తానని కలెక్టర్ హేమంత్ బోర్ఖడే హామీ ఇచ్చినట్టు నర్సింహా మూర్తి మీడియా కు తెలిపారు.. కార్యక్రమం ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, సామాజిక మాధ్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి పాయం అజయ్, మహిళానాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రైతులు పాయం శివాజి, బొగ్గుల నారాయణ, ఉయిక సురేష్, ఉయిక గోపాల కృష్ణ, ఉయిక రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి కృతజ్ఞత

బోయ వాల్మీకి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్పలి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :అలంపూర్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ప్రాథమిక వ్యవసాయ రైతు సహకార సంఘాల కమిటీల నియామక విషయంలో అలంపూర్ నియోజకవర్గంలో బోయ వాల్మీకి కులానికి చెందిన ఎనుగుల నాగరాజు మరియు మధు నాయుడు లను పిఎసిఎస్ చైర్మన్లుగా నియమించి బోయ వాల్మీకులకు ప్రాధాన్యత ఇచ్చినందుకుగాను బోయ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప గారు ఈరోజు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎస్. సంపత్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. బోయ వాల్మీకులను గుర్తించి వారికి అత్యంత కీలక పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నందుకుగాను గద్వాల జిల్లా మరియు యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వాల్మీకి కులస్తులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బోయ వాల్మీకులు అందరూ కూడా కృషి చేస్తామని గట్టు తిమ్మప్ప మీడియాకు తెలిపారు.

పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పెద్దపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్రాముడు కుమార్తె భీమేశ్వరి అనారోగ్యంతో మృతి చెందింది... విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.....వీరి వెంట,అల్లపాడు ప్రతాప్, సర్పంచు రాజు,చిన్నపాడు అంజనేయులు,వెంకటేష్ నాయుడు,రాజు,అంజి,సవరన్న,రాము,జయరాముడు,రాగిమని సవరన్న,తిమ్మప్ప,ఆంజనేయులు, రవి, పరశురాముడు,నరసింహులు, గోవిందు, వీరేష్ మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

నూతన శాన్వి ఫార్మసీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే .....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌక్ నందు శాన్వి ఫార్మసీ షాప్ ను లిఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి లి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.
ఎమ్మెల్యే కి ఫార్మసీ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్స్ తుమ్మల నరసింహులు యాదవ్, మురళి, నాయకులు గోవిందు, సుదర్శన్, ఇలియాస్ ధర్మానాయుడు, వీరేష్, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో డి.వెంకటేష్, డి.రంగస్వామి గార్ల నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.....అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని ఇంటి యజమాని శాలువతో ఘనంగా సత్కరించారు.....
ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లపాడు ప్రతాప్,వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,తిరుమలేష్,తిమ్మప్ప గౌడ్, గాజుల కృష్ణారెడ్డి,రవి,వినయ్, రాముడు, ప్రభాకర్, జగదీష్,తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ, రంగస్వామి,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా అస్మిత రగ్బీ పోటీల విజేతలు మెదక్, ఖమ్మం,

| బహుమతులు అందజేసిన,
| కోచ్ కరణం గణేష్,
| విద్యతోపాటు క్రీడాలు అవసరం,

సీ కే న్యూస్ చేగుంట:నవంబర్ 3,4,5 తేదీలలో సంగారెడ్డి జిల్లా వోక్సన్ యూనివర్సిటీ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలికల అస్మిత రగ్బీ పోటీలలో ఖమ్మం,నిజామాబాద్,యాదాద్రి భువనగిరి,జగిత్యాల,కరీంనగర్,వనపర్తి,మహబూబాబాద్,మంచిర్యాల,నల్గొండ, జనగాం,పెద్దపల్లి, మేడ్చల్, మెదక్, వరంగల్,హైదరాబాద్,సిద్దిపేట తో సహా 16 జిల్లాలు పాల్గొనగా మొదటి స్థానం ఖమ్మం,రెండవ స్థానం నల్గొండ ,మూడవ స్థానం వనపర్తి సాధించింది.అండర్ 18 విభాగంలో ఖమ్మం,వరంగల్,ఆసిఫాబాద్,కరీంనగర్,జనగాం,మహబూబాబాద్,నల్గొండ,వనపర్తి,పెద్దపల్లి, మెదక్,నిజామాబాద్,సిద్దిపేట జిల్లా తో సహా 12 జిల్లాలు పాల్గొనగా మెదక్ జిల్లా మొదటి స్థానం,నల్గొండ జిల్లా రెండవ స్థానం,మూడవ స్థానం ఖమ్మం జిల్లా సాధించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య, వోక్స్ యూనివర్సిటీ స్పోర్ట్స్ ఇన్చార్జి విశాల్,రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్ పాల్గొనగా రగ్బీ ఇండియా అబ్జర్వర్ నోయెల్ మ్యాత్యు, ఫిసియో డాక్టర్ అర్జున్ ప్రసాద్, డాక్టర్ రాంబాబు రగ్బీ టెక్నికల్ ఇంచార్జ్ సాయి చరణ్,శేషు,శ్రీధర్, మహేష్,చంద్రకళ పాల్గొన్నారు.

కొత్తూరు మండల ప్రజలకు అందుబాటులోకి ఎలక్ట్రానిక్ ఈవి వాహనాల షోరూం



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటుచేసిన ఈవి ఎలక్ట్రానిక్ వాహనాల షోరూమ్ ని ప్రారంభం చేసిన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగంపై అవగాహన నిర్వహించారు భవిష్యత్తులో అంతా ఈవి ఎలక్ట్రానిక్ వాహనాలని వాడాలని ఆయన కొనియాడా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవి వాహనాల షోరూం ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ఇంధనం ధరలు పేద ప్రజలపై భారం పడుతుందని సామాన్యుడికి ఉపవాసం కలుగుతుందని ఆయన అన్నారు కాలుష్య రహిత సమాజ స్థాపనకు ఈవి ఎలక్ట్రానిక్ వాహనాలు ఎంతగానో పేద ప్రజలకు ఉపయోగపడతాయని ఈవి వాహనాలు పేద ప్రజలకు ఎంతగానో,ఉపయోగపడతాయని పేర్కొన్నారు సరికొత్త సాంకేతికతతో తక్కువ ఖర్చుతో యొక్క మైలేజ్ ఇచ్చే మాడల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం,అభినందనీయమన్నారు ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ కార్యక్రమంలో షోరూం యజమాని టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

వలలో చిక్కుకున్న జింకకు రైతులు, పోలీసుల ప్రాణదానం

- విలవిల్లాడుతున్న వన్యప్రాణిని సమయస్ఫూర్తితో రక్షించిన రైతులు
- పోలీసులకు సమాచారం అందగానే రంగంలోకి దిగిన పోలీసులు
- మానవత్వం చాటుకున్న రైతులు, పోలీసులపై గ్రామస్తుల ప్రశంసలు



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :ఆపదలోచిక్కుకున్న ఓ మూగజీవికి రైతులు, పోలీసులు కలిసి ప్రాణభిక్ష పెట్టారు. ప్రాణాలు కాపాడుకునేందుకు వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్న జింకను తమ సమయస్ఫూర్తి, చొరవతో సురక్షితంగా బయటకు తీసి మానవత్వాన్ని చాటుకున్నారు. వన్యప్రాణి ప్రాణాపాయ స్థితిలో ఉందన్న సమాచారం అందిన వెంటనే స్పందించిన పోలీసులు, స్థానిక రైతుల సహకారంతో జింకకు విముక్తి కల్పించారు. ఈ ఘటన స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంది. చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని నీటిమునక పంట పొలాల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. పంటలను అడవి పందులు, పశువుల నుంచి రక్షించుకునేందుకు రైతులు పొలాల చుట్టూ ఏర్పాటు చేసిన వలలో ఓ జింక అనుకోకుండా చిక్కుకుంది. రైతు కృష్ణకు చెందిన పొలంలో వలలో ఇరుక్కున్న జింక బయటపడేందుకు ఎంతగానో ప్రయత్నిస్తూ తీవ్రంగా విలవిల్లాడింది. వల నుంచి బయటపడే మార్గంలేక ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న జింకను గమనించిన స్థానిక రైతులు వెంటనే అప్రమత్తమయ్యారు. మూగజీవి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన కానిస్టేబుళ్లు దిలీప్ కుమార్, గౌస్ పాషా హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో కలిసి జింక చిక్కుకున్న వలను ఎంతో జాగ్రత్తగా తొలగిస్తూ, దానికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటకు తీశారు. దీంతో కొద్దిసేపటి వరకు ప్రాణభయంతో విలవిల్లాడిన జింకకు విముక్తి లభించింది. సకాలంలో స్పందించి ఓ మూగజీవి ప్రాణాలను కాపాడటంలో రైతులు, పోలీసులు చూపిన చొరవ పలువురి మనసులను హత్తుకుంది. సాధారణంగా పంటలనుకాపాడుకునేందుకు ఏర్పాటు చేసే వలలు ఒక్కోసారి వన్యప్రాణులకు ప్రాణ సంకటంగా మారుతున్నాయని, రైతులు ఇలాంటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పలువురు అభిప్రాయపడ్డారు. వన్యప్రాణులు అనుకోకుండా చిక్కుకున్నప్పుడు వాటినిహింసించకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కేవలం మనుషులకే కాదు మూగజీవుల ప్రాణాలకూ విలువ ఉందని చాటిచెప్పిన రైతులు, పోలీసుల సమష్టి చొరవకు పెద్దమారూర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఆపదలో ఉన్న జీవిని కాపాడటమేనిజమైన మానవత్వమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

చింతకాని మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు?





- అసలైన అర్హులకు అందని ఇళ్లు.. రాజకీయ జోక్యంతో పేదలకు అన్యాయం!
- ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజల డిమాండ్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం చింతకాని మండలంలో వివాదాస్పదంగా మారుతోంది. నిజమైన నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కావడం లేదనే ఆరోపణలు మండలంలో వెల్లువెత్తుతున్నాయి. ఇళ్ల కేటాయింపుల విషయంలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో అర్హులకు అన్యాయం జరుగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అర్హుల జాబితాలో రాజకీయ ప్రభావం?

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాల్సి ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయ ప్రాధాన్యతకు పెద్దపీట వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, సొంత ఇల్లు లేని నిరుపేదలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నప్పటికీ, వారికి ఆశించిన స్థాయిలో ఇళ్ల మంజూరు జరగడం లేదని స్థానికంగా చర్చ జరుగుతోంది.ప్రజలకు ఉపయోగపడాల్సిన సంక్షేమ పథకాలు రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారితే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అర్హతల ఆధారంగా కాకుండా రాజకీయ అనుకూలతలను పరిగణనలోకి తీసుకుంటున్నారనే ఆరోపణలు పథకం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.


క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సొంత ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హతల ఆధారంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల జాబితాను పరిశీలించి, ఏవైనా అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పేదల సొంతింటి కల రాజకీయాలకు బలి కావద్దు!

ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశం నిరుపేదలకు గృహ భద్రత కల్పించడం. అలాంటి పథకంలో రాజకీయ జోక్యం, అక్రమాలు చోటుచేసుకుంటే నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.చింతకాని మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఉన్న ఆరోపణలను ఉన్నతాధికారులు పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి



మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలి: మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్

సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా ఎల్ నినో ప్రభావం నుంచి ప్రజలను, పశువులను రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ సూచించారు. ఎదీ-+ =ూవీ + కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు +.ూ.ౖ.చీశీ.579 ప్రకారం నవంబర్ 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మదనాపూర్ వీణూ కార్యాలయంలో మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. వీణూ ప్రసన్న కుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎల్ నినో ప్రభావం, తాగునీటి సమస్యల పరిష్కారం, పశువులకు నీటి సౌకర్యం, పశుగ్రాసం అభివృద్ధి, నీటి సంరక్షణ, చెరువుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నారు.

అలాగే ఎదీ-+ =ూవీ + కింద చేపట్టాల్సిన పనుల గుర్తింపు, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం, గ్రామపంచాయతీల వారీగా అభివృద్ధి పనుల ఎంపికపై సమీక్ష నిర్వహించనున్నారు.

ఈ సమావేశానికి పంచాయతీరాజ్, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు, కార్యాచరణ ప్రణాళికలతో తప్పనిసరిగా హాజరు కావాలని మండల ప్రత్యేక అధికారి కోరారు.

పొద్దుటూరు గ్రామంలో మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ మొగలి కృష్ణయ్య.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న స్కూలు యూనిఫామ్ ను విద్యార్థులకు అందజేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య గ్రామ మాజీ సర్పంచ్ పెంట్యాల పుల్లయ్య ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా వార్డ్ మెంబర్ గొర్రె ముచ్చు జాను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

క్యాన్సర్ బాధ్యత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్

- మానవత్వం చాటుకున్న మాజీ కౌన్సిలర్ మాదారాము నరసింహ గౌడ్ అండ్ బ్రదర్స్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్05: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మున్సిపాలిటీ పరిధిలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితునికి మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన జయమ్మ కుమారుడు నవీన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూనా నేపథ్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా నిలిచి తన వంతు రూపాయలు 53000=00,ఆర్థిక సాయం అందజేశారు ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా మాధార నరసింహ గౌడ్ పేర్కొన్నారు బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని వేడుకున్నాడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆమె ఇచ్చారు

నూతన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు శ్యామల హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం,వారిని గ్రామ వాల్మీకి నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు....

అంతకుముందు, బాసు శ్యామల హనుమంతు నాయుడు ని వాల్మీకి నాయకులు ఉ గ్రామస్తులు బాణా సంచా కాలుస్తూ,డోలు మేళాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు....

ఈ సందర్భంగా మాట్లాడుతూ..


మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన పట్ల ప్రజలకు ఉన్న గౌరవానికి, ఆయన ఆదర్శాలను భావితరాలకు పరిచయం చేయాలనే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు....ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.వాల్మీకి మహర్షి బోధించిన ధర్మం, సత్యం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అందరికీ గౌరవం, సమాన అవకాశాలు, ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించాలనే భావనను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.... మహర్షి వాల్మీకి జీవితం,ఆయన రచించిన రామాయణం భావితరాలకు నిరంతరం స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉ వాల్మీకి కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.....

జైలర్ 2 ఓటీటీ డేట్ ఫిక్స్..



సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు మరోసారి పండగ చేసుకునే అవకాశం వచ్చింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్-2' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో సత్తా చాటిన ఈ సినిమా నవంబర్ 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నవంబర్ 5న ప్రైమ్ వీడియో అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాలు, ప్రాంతాల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. ఇదిలా ఉంటే, ఈ సినిమా ఓటీటీ వెర్షన్‌పై మరో ఆసక్తికరమైన ప్రచారం నడుస్తోంది. థియేటర్లలో విడుదలైన వెర్షన్‌తో పోలిస్తే డిజిటల్ వెర్షన్‌లో సుమారు 30 నిమిషాల అదనపు ఫుటేజ్ ఉండొచ్చన్నది ఆ ప్రచారం సారాంశం. ముఖ్యంగా మోహన్‌లాల్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, కమెడియన్ సంతానంకు సంబంధించిన తొలగించిన సన్నివేశాలు ఇందులో ఉండే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ధ్రువీకరణ రాలేదు. అనిరుధ్ రవిచందర్ సంగీతం, రజనీ స్టైల్ యాక్షన్, నెల్సన్ మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను మరోసారి ఆస్వాదించాలనుకునే అభిమానులకు ఈ ఓటీటీ ప్రీమియర్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. థియేటర్లలో మిస్ అయినవారికి ఇది మంచి అవకాశమే!

హాట్ స్టార్!



అజిత్‌ను ఢీకొట్టేది ఆ మలయాళ స్టారేనా?



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'డేర్ డెవిల్'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మంచి విజయాన్ని అందుకోవడంతో, మరోసారి ఈ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతోంది. నవంబర్ 2న ఈ చిత్రానికి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక ఈ సినిమాలో అజిత్‌ను ఢీకొట్టే కీలక పాత్రలో మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయానికి మరింత బలం చేకూరింది. 'మార్కో' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఉన్ని ముకుందన్ ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఆయన పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని, అజిత్ స్వయంగా ఉన్నిని ఈ పాత్ర కోసం కోరుకున్నారని సమాచారం. అయితే ప్రధాన ప్రతినాయకుడి పాత్రకు సంబంధించి మరికొంతమంది ప్రముఖ నటులతోనూ చర్చలు జరుగుతున్నట్లు అజిత్ మేనేజర్ వెల్లడించడం మరో ఆసక్తికర అంశం. శ్రీలీల, పార్తిబన్, ప్రభు, సునీల్ తదితరులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, అజిత్ భార్య షాలిని బ్రేవ్‌హార్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. నవంబర్ 12 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. మరి అజిత్, ఉన్ని ముకుందన్ మధ్య ఎలాంటి యాక్షన్ సమరం ఉండబోతోందో చూడాలి!

చరణ్ కోసం రూ.400 కోట్లతో సుకుమార్ ప్లాన్..



రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కలయికలో మరో భారీ చిత్రం పట్టాలెక్కింది. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 'ఆర్‌సీ-17' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి నవంబర్ 1న హైదరాబాద్‌లో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని తొలి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రీ లుక్ పోస్టర్‌లో నెమలి ఈకల ఛాయలు కనిపించడం అభిమానుల్లో కొత్త చర్చకు తెరలేపింది. 'యు కెన్ ఇమాజిన్' అనే ట్యాగ్‌లైన్ కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతోంది. ఇక ఈ సినిమా బడ్జెట్ విషయంలో ఫిల్మ్ నగర్‌లో ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. దాదాపు రూ.400 కోట్ల భారీ వ్యయంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించనున్నారన్నది తాజా టాక్. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు టీ-సిరీస్ ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. అయితే బడ్జెట్‌కు సంబంధించి నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు హీరోయిన్ ఎంపిక ఇంకా కొలిక్కి రాలేదని సమాచారం. సారా అర్జున్, అనీత్ పడ్డా వంటి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సంగీత దర్శకుడి విషయంలోనూ ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. ఎప్పటినుంచో సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడిగా కొనసాగుతున్న దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో ఈసారి అనిరుధ్ రవిచందర్ పేరు వినిపిస్తోంది. అయితే ఈ వివరాలపై కూడా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించే యోచనలో దర్శకుడు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. మరి 'రంగస్థలం' మ్యాజిక్‌ను మించిన కథతో సుకుమార్ ఈసారి చరణ్‌ను ఎలా చూపించబోతున్నారు? అన్నది ఆసక్తికరంగా మారింది.

చిరు-బాబీ సినిమా ఫస్ట్ సాంగ్‌కు ముహూర్తం ఫిక్స్



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు కొల్లి బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై టాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' ఘనవిజయం సాధించడంతో, మరోసారి ఈ కాంబో రిపీట్ అవుతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ విడుదలపై మేకర్స్ హింట్ ఇవ్వగా, తాజాగా దీనికి సంబంధించి మరో ఆసక్తికరమైన సమాచారం వినిపిస్తోంది. సినిమా తొలి పాటను అమెరికాలో ప్రత్యేకంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. డిసెంబర్‌లో ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే విడుదల తేదీ, వేదికకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఫస్ట్ సింగిల్ డిసెంబర్‌లో విడుదల కానుండటంతో సినిమా రిలీజ్ షెడ్యూల్‌పైనా చర్చ మొదలైంది. ముందుగా జనవరిలో విడుదల కావచ్చనే అంచనాలు ఉండగా, తాజా పరిణామాలను బట్టి విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయనే టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై కూడా మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. మరి చిరంజీవి--బాబీ కాంబో నుంచి రాబోతున్న తొలి పాట ఎలాంటి మాస్ ట్రీట్ ఇవ్వబోతోందో చూడాలి!

ఓటీటీలోకి ముహమ్మద్ అలీ బయోపిక్

ప్రపంచ బాక్సింగ్ చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిగ్గజం ముహమ్మద్ అలీ జీవిత కథ ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆయన జీవితం ఆధారంగా రూపొందిన ప్రతిష్టాత్మక బయోగ్రాఫికల్ సిరీస్ 'ది గ్రేటెస్ట్' నవంబర్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. మొత్తం ఎనిమిది ఎపిసోడ్లతో రూపొందిన ఈ సిరీస్‌ను ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాలు, ప్రాంతాల్లో ఒకేసారి విడుదల చేశారు. అంతేకాదు, ముహమ్మద్ అలీ కుటుంబ సహకారంతో రూపొందిన తొలి అధికారిక స్క్రిప్టెడ్ సిరీస్‌గా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సిరీస్‌లో యువ క్యాసియస్ క్లే, ఆ తర్వాత ప్రపంచం మెచ్చిన ముహమ్మద్ అలీగా మారిన వ్యక్తి ప్రయాణాన్ని నటుడు జాలెన్ బెస్ట్ ఆవిష్కరించారు. అలీ బాక్సింగ్ శైలి, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని తెరపై ప్రతిబింబించేలా ఆయన పాత్రను మలిచారు. ఒమారి హార్డ్‌విక్, డానా గౌరియర్, అమీన్ జోసెఫ్, జియోవన్నీ రిబిసి, మైఖేల్ ఈలీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. కేవలం రింగ్‌లో సాధించిన విజయాలకే పరిమితం కాకుండా.. అలీ వ్యక్తిగత జీవితం, కుటుంబ అనుబంధాలు, జాతి వివక్షకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, తన నమ్మకాల కోసం ఎదుర్కొన్న సవాళ్లను కూడా ఈ సిరీస్‌లో చూపించారు. మైఖేల్ బి జోర్డాన్‌కు చెందిన అవుట్‌లియర్ సొసైటీ నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించగా, అలీ భార్య లోనీ అలీ కూడా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఒక క్రీడాకారుడి విజయగాథ మాత్రమే కాదు.. ఒక వ్యక్తి ప్రపంచానికి స్ఫూర్తిగా ఎలా ఎదిగాడో తెలుసుకోవాలనుకునే వారికి 'ది గ్రేటెస్ట్' ఆసక్తికరమైన స్పోర్ట్స్ బయోపిక్ కానుంది.



భారీ పోటీలో 'మహాశక్తి' నిలబడేనా?



లేడీ సూపర్‌స్టార్ నయనతార మరోసారి అమ్మవారి పాత్రలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటించిన భక్తిరస చిత్రం 'మూకుత్తి అమ్మన్ 2' తెలుగులో 'మహాశక్తి' పేరుతో నవంబర్ 6న విడుదల కానుంది. అయితే తమిళంలో ఈ సినిమాపై కొంత ఆసక్తి కనిపిస్తున్నప్పటికీ, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అంతంత మాత్రం స్థాయిలో హైప్ కనిపించడం లేదు. విడుదలకు మరికొద్ది రోజులే ఉన్నా ప్రచార హడావుడి పెద్దగా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో వచ్చిన 'మూకుత్తి అమ్మన్' మంచి ఆదరణ పొందడంతో సీక్వెల్‌పై అంచనాలు ఏర్పడ్డాయి. ఈసారి సుందర్ సి దర్శకత్వ బాధ్యతలు చేపట్టడం మరో ప్రత్యేకత. నయనతార అమ్మవారి పాత్రలో కనిపిస్తుండగా, రెజీనా కసాండ్రా ప్రతినాయికగా నటిస్తున్నారు. దునియా విజయ్, అజయ్ ఘోష్, ఊర్వశి, అభినయ, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, రౌడీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించాయి. అయితే తెలుగు బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమాకు పరిస్థితులు అంత అనుకూలంగా కనిపించడం లేదు. మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలవుతున్న 'మహాశక్తి'కి సరైన ప్రచారం లేకపోవడం ఒక మైనస్‌గా మారే అవకాశం ఉంది. దీనికి తోడు విడుదల సమయంలో ఇతర చిత్రాల పోటీ కూడా ఎదురుకానుంది. ముఖ్యంగా నయనతారకు తెలుగులో ఉన్న గుర్తింపు, అమ్మవారి నేపథ్యం, భారీ విజువల్స్ సినిమాకు ఎంతవరకు కలిసొస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రచారంతో కాకుండా కంటెంట్‌తోనే ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. మరి 'మహాశక్తి' బాక్సాఫీస్ వద్ద అద్భుతం చేస్తుందా? లేక అంచనాలను అందుకోవడంలో తడబడుతుందా? అన్నది తొలి రోజు స్పందన తేల్చనుంది.